# యజమాని

"రేటు పెరిగిందా?"

"అన్నింటిలాగే."

"నీ విలువ పాతిక రూపాయలా?!"

"వయసు లేతది కనుక!"

"పెరిగితే ..."

"తగ్గొచ్చు"

"మోజుపడితే ."

"పెరగొచ్చు."

"ప్రియ"

"బాంధవి "

"ఓఁ. ప్రియబాంధవి! ఇలారా.. ."

" . "

"ఇంకా దగ్గరగా "

"... . .."

"నెలకు నీకెంత వస్తుంది?"

" ముప్పది పాతికలు."

"అంతా నీ కోసమేనా? "

"ఉఁహుఁ."

"మరి. నీవాళ్ళు ఎవరైనా ఉన్నారా?"

"లేరు. నా చిన్నప్పుడే పోయాడు నాన్న. మిగిలిన అమ్మను కూడా ఓ పాడు జబ్బు తినేసింది రెండేళ్ళ క్రితమే "

"మరి నీ ఆదాయం "

"మా యజమానికి సగం "

"యజమానా?!"

"అవును మీరిక్కడకు వస్తున్నప్పుడు ఎదురైన ముసలమ్మే."

"ఆమె కెందుకివ్వాలి?!"

"ఈ నీడ నిస్తుంది కనుక "

" ...నేనా నీడనిస్తాను. నాతోరా."

"అంటే?!"

"నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను."

" "

"మాట్లాడవేం ఇష్టం లేదా?"

"ఇలాంటి ప్రశ్నలకేం సమాధానం ఇవ్వాలో మా యజమాని చెప్పలేదు."

"నేనామె అనుమతి పొందే నిన్ను తీసుకు వెళ్తాను."

" "

"ఇష్టం లేదా?"

"ఏమిటి?"

"నాతో రావడానికి"

"మీ వాళ్ళు ."

"ఫర్వాలేదు. వాళ్ళు ఆధారాన్ని నేనే."

"మీరే పని చేస్తున్నారు?"

" ఏమీ లేదు."

"అంటే?!"

" నిరుద్యోగిని."

"మరి .మీకు నేనో భారాన్ని .

"కావు .నీవు మా ఇంటిలో అడుగు పెడితే చాలు. . బ్రతకగలం ."

"ఎలా? "

". . ఇక నుంచి నేనే నీ యజమాన్ని కనుక . "

— అన్వేషి

